# Prime Minister to address High-Level Segment of ECOSOC on 17 July, 2020

July 16, 2020

# ఈసీఓఎస్ఓసీ ఉన్నతస్థాయి శ్రేణి సదస్సును ఉద్దేశించిన జూలై 17, 2020న ప్రసంగించనున్న ప్రధాని

జూలై 16, 2020

వర్చువల్ పద్ధతిలో శుక్రవారం, జూలై 17, 2020న 0930-1130 గంటలకు (స్థానిక సమయం) న్యూయార్క్ ఐక్యరాజ్యసమితిలో జరిగే ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక మండలి ఉన్నత స్థాయి శ్రేణి వార్షిక సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య ప్రసంగం చేయనున్నారు. వీడ్కోలు సమావేశంలో నార్వే ప్రధాన మంత్రి, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్తో కలిసి ప్రధాన మంత్రి ప్రసంగం చేయనున్నారు.

ఈ వార్షిక ఉన్నత-స్థాయి శ్రేణిలో ప్రభుత్వం, ప్రైవేట్ రంగం, పౌరసమాజం, మేధావి వర్గం నుంచి ఉన్నతస్థాయి ప్రతినిధులు ఉంటారు. ఈ సంవత్సరపు ఈ ఉన్నతస్థాయి శ్రేణి థీమ్ “కోవిడ్ 19 తర్వాత బహుళత్వం: 75వ వార్షికోత్సవం నాటికి మనకు ఎలాంటి ఐక్యరాజ్యసమితి ఉండాలి.”

కోవిడ్-19 మహమ్మారి, మారుతున్న అంతర్జాతీయ వాతావరణం నేపథ్యంలో జరుగుతున్న ఈ సమావేశం బహుళత్వాన్ని తీర్చిదిద్దే కీలక శక్తులపై దృష్టి సారించడమే కాదు బలమైన నాయకత్వం, ప్రభావవంతమైన అంతర్జాతీయ సంస్థలు, ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు మేలు చేసేందుకు విస్తృతస్థాయి భాగస్వామ్యానికి సంబంధించిన అంతర్జాతీయ అజెండాకు అవసరమైన మార్గాలు అన్వేషిస్తుంది.

2021-22కు సంబంధించి జూన్ 17న నిర్వహించిన ఎన్నికల్లో భద్రతా సమితి తాత్కాలిక సభ్యదేశంగా భారత్ ఘనవిజయం సాధించిన తర్వాత విస్తృతస్థాయి ఐరాస సభ్యులను ఉద్దేశించి ప్రసంగించేందుకు ప్రధానికి లభించిన తొలి అవకాశం ఇది. ఈసీఓఎస్ఓసీ ఉన్నత-స్థాయి శ్రేణి థీమ్, ఐరాస స్థాపన 75 సంవత్సరాల సందర్భంగా భద్రతా సమితిలో భారత్ ప్రాధాన్యత అనేది కూడా ప్రతిధ్వనిస్తోంది. కొవిడ్-19 తర్వాత “సంస్కరణలతో కూడిన బహుళత్వం” కోసం భారత్ పిలుపునిచ్చింది. ఈసీఓఎస్ఓసీ తొలి అధ్యక్షత వహించిన (సర్ రామస్వామి మొదలియార్, 1946లో) దేశంగా తన పాత్రను భారత్ ఈ సందర్భంగా గుర్తు చేసుకుంది. 2016 జనవరిలో జరిగిన ఈసీఓఎస్ఓసీ 70వ వార్షిక సమావేశంలో వర్చువల్ పద్ధతిలో ప్రధాని గతంలో ముఖ్య ప్రసంగం చేశారు.

**న్యూఢిల్లీ**
**జూలై 15, 2020**

DISCLAIMER : This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.